నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ములుగు
# జయశంకర్ భూపాలపల్లి

ఆదివారం 22 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 22, 2023
MULUGU
JAYASHANKAR BHUPALPALLY
పేజీలు PAGES : 12



## మళ్ల కేసీఆర్ సారే అధికారంలోకి రావాలె..

మహదేవపూర్: మాది నిరుపేద కుటుంబం. కూలీ చేసుకొని బతుకుతానం. సీఎం కేసీఆర్ తెచ్చిన పథకాలు చాలా బాగున్నయ్. మళ్ల సీఎం కేసీఆర్ సార్ గెలుత్తడు. నాకు శానా నమ్మకమున్నది. రాష్ట్ర ప్రభుత్వం పేదల గురించి మంచిగా ఆలోచన చేత్తాంది. బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి మా నిరు పేదల పొట్ట కొడుతాంది. కాయా కష్టం చేసి బతికేటోళ్లం. గ్యాస్ ధరలు ఆకాశాన్ని తాకడంతో గ్యాస్ తెచ్చుడే బందు పెట్టి కట్టెల పొయ్యి మీదనే అండుకుంటానం. బీఆర్ఎస్ పార్టీ మళ్ల గెలిత్తె నిరుపేదలకు రూ.400కు గ్యాస్ బండ ఇత్తరట.. అది విని నేను సంతోషపడ్డ. పేదలకు గ్యాస్ భారం కావద్దని సీఎం కేసీఆర్ మంచి అలోచన చేసిండు. తెలంగాణ ప్రభుత్వం పేదల కోసమే పని చేత్తాంది. పథకాలు శానా బాగున్నయ్. మా పేదల ముఖాల్లో ఆనందం కోసం ఆలోచన చేసి కష్ట పడుతున్న సీఎం సార్‌కు రుణపడి ఉంటాం. మాకు ఏ పార్టీ మీద నమ్మకం లేదు. బీఆర్ఎస్‌కే మా పూర్తి మద్దతు. బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుంటం.

– పేట మల్లక్క, బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీ, మహదేవపూర్ మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

## ఊరూరా నేడే పూల జాతర

### సద్దులకు ఆడబిడ్డలు సిద్ధం

- పెద్ద బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి
- పూలవనాలు కానున్న పల్లెలు
- ఆడిపాడనున్న మహిళలు
- సందడి చేయనున్న పిల్లలు, పెద్దలు
- మార్కెట్లన్నీ కళకళ



గుమ్మడి, తంగేడు, గునుగు, పట్టుకుచ్చు, కట్ల, రుద్రాక్ష, గోరింట, బంతి, చామంతి, తామర ఇలా తీరొక్క పూలతో ఇంటింటా బతుకమ్మను పేర్చి, నేటి 'సద్దుల' పండుగను సంబురంగా జరుపుకొనేందుకు మహిళా లోకం సిద్ధమైంది. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో తుది ఘట్టం నేడు అంగరంగవైభవంగా జరుగనుంది. ఊరూరా సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తికాగా, ఆడబిడ్డల ఆటపాటలతో వీధులన్నీ హోరెత్తనున్నాయి. పిల్లలు, పెద్దల సందడితో పల్లెలన్నీ పండుగ చేసుకోనున్నాయి. కాగా పూల కొనుగోలుదారులతో మార్కెట్లన్నీ శనివారం కళకళలాడాయి.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, అక్టోబర్ 21

- మధ్య పేజీలో

- కేసీఆర్ బీమా.. కొండంత ధీమా
- రైతు బీమా తరహా అమలుకు నిర్ణయం
- ఏ కారణంతో చనిపోయినా రూ.5లక్షలు
- తెల్లరేషన్ కార్డుదారులకు వర్తింపు
- రూ.400కే గ్యాస్ సిలిండర్
- సామాన్యులందరికీ తగ్గనున్న ఆర్థిక భారం
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షం




# పేదింటికి బీఆర్ఎస్ భరోసా

**గులాబీ మ్యానిఫెస్టో విప్లవాత్మకం**

ఏకారణం చేతనైనా కుటుంబంలో ఎవరైనా 'దూరమైతే' ఆ ఇంటిని ఆదుకునేందుకు బీఆర్ఎస్ అమలు చేస్తామంటున్న 'కేసీఆర్ బీమా'పై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ఈ పథకం వర్తింపజేస్తామని పేర్కొనడం పేదల్లో భరోసా నింపుతున్నది. గులాబీ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న అన్ని అంశాలకూ మద్దతు వెల్లువెత్తుతున్నది. ముఖ్యంగా రూ.400కే గ్యాస్ సిలిండర్ అందితే పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం కొంతైనా తగ్గుతుందనే సంతోషం వ్యక్తమవుతున్నది. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో పేదల సంక్షేమమే లక్ష్యంగా ఉందని వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

– ములుగు/జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ)

## సీఎం కేసీఆర్‌తోనే సమగ్రాభివృద్ధి

### తండాలు, గూడేల్లో నీటి గోస తీర్చిన గొప్ప నేత

### కాంగ్రెస్, టీడీపీ పాలనలో అభివృద్ధి ఏమీ చేయలె..

- ముదిరాజ్‌లను గుర్తించింది సీఎం కేసీఆరే..
- మత్స్య పరిశ్రమను సృష్టించి అండగా నిలిచారు
- గిరిజన, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్
- కాంగ్రెస్, బీజేపీది దుర్మార్గపు చరిత్ర
- మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్
- బంజారాల దైవం సేవాలాల్‌తో సమానులు సీఎం కేసీఆర్
- మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత
- సబ్బండ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించాలి
- ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి
- ములుగులో బంజారాలు, భూపాలపల్లిలో ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం





భూపాలపల్లిలో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్, వేదికపై బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, గండ్ర వెంకటరమణారెడ్డి

స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో తండాలు, గూడేల్లో సమగ్రాభివృద్ధి జరిగిందని, బంజారాల నీటి గోస తీర్చిన గొప్ప నేత సీఎం కేసీఆర్ అని రాష్ట్ర గిరిజన, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం ములుగులో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ అధ్యక్షతన బంజారాలు, భూపాలపల్లిలో జడ్పీటీసీ జోరుక సదయ్య అధ్యక్షతన ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ములుగు, భూపాలపల్లి నియోకవర్గాల్లో ఏమీ అభివృద్ధి జరగలేదని, సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు పేరొన్నారు. బంజారాల అభివృద్ధికి కృషి చేసిన బీఆర్ఎస్ అభ్యర్థులు గండ్ర వెంకటరమణారెడ్డి, బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

-ములుగు/జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 21(నమస్తే తెలంగాణ)